Regd No. M. 3813

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ చిత్రభాను అధిక జ్యేష్ఠ బ॥ 3 సోమవారము ● సంచిక

చైనాపై గొప్పదాడికి జపాను సన్నాహములు

లిబియాలో జర్మనుల క్రొత్తపోటు ప్రారంభము

బర్మా

ఇండియాకు బెదరింపులు

చైనా

ఫిలిప్పైనుదీవులు

జపాను ప్రధాని హెచ్చరిక

వాషింగ్టనుకు జపానుదాడి భయము

రష్యా

లిబియా

ఆస్ట్రేలియా

కాంగ్రెసు ప్రధాన కార్యాలయం సోదా

టైపురైటరు, సైక్లోస్టయిలుమిషను మరికొన్ని రికార్డులును తీసికొనిపోబడెను

అలహాబాదు, ...

సోదాకు కారణము

స్వాధీనపరచుకొనిన రికార్డులు

పీకపగారో దర్శనార్థమై గాంధిగారి యాత్ర

నిజాం రాష్ట్ర నవమాంధ్ర మహాసభ

ఆమోదించిన తీర్మానములు

ఈనెల ౧౭,౧౮,౧౯ తేదీలలో వరంగల్లు జిల్లాలోని ధర్మవరం గ్రామమున జరిగిన నిజాం రాష్ట్రాంధ్రమహాసభయొక్క రెండవ, మూడవరోజుల సభాకార్యక్రమములలో ఈక్రిందితీర్మానములు అమోదించబడినవి-వాటిప్రతిపాదకుల పేరులను, అమోదకుల పేరులను వెంటవెంట తెలుపబడియున్నవి:—

౧. విషాదప్రకటన

నాలుగవఆంధ్రమహాసభానంతరము కీర్తి కాయులైన ఈక్రిందిమహాశయులనుగురించి ఈ మహాసభ వారు తమవిషాదమును ప్రకటించుచువారికుటుంబముతో తమహార్దికసానుభూతిని తెలుపుచున్నారు:—

౧. వాలికపీం(ప్రధానమంత్రి) ?బహదూరు, అజమత్ లాల్ బహద్దూర్, సర్. సి.వై. చింతామణి, రజవాబు సర్ అక్బర్ హైదర్ నవాబుజంగబహద్దురు. ౫ అది పూడిసోమనాథరావు, నాదెళ్ళ... గారు (గార్లు) ... రాయలసుమీసభ ... గారు. (అధ్యక్షపీఠమునుండి)

౨. జిల్లాల పునర్విభజన

పరిపాలనాసౌలభ్యమనుసరించి యిదివరకే జిల్లాలందిభాషాప్రయుక్తముగ జరిగినప్పటికి కొన్ని తాలూకాలు అచటిస్థానిక భాషలకు చెందిన తాలూకాలలోను,జిల్లాలలోను చేర్చబడనందునను, మరికొన్ని తాలూకాలు దూరప్రదేశములలోనున్న జిల్లాలలో చేరినందునను,ఆయాప్రాంతపుప్రజలకు సంపూర్ణపరిపాలనాసౌలభ్యములుకలుగక కష్టము లకుగురిఅగుచున్నారు- ఈ పరిస్థితులనన్నిటిని పునర్విచారణచేసి జిల్లాలపునర్విభజనచేయవలెనని ఈమహాసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు- ఈవిషయమున ప్రభుత్వమునకు సూచనలుచే యుటకు స్థాయిసంఘమునుకోరనైనది-

ప్రతిపాదకులు: వెల్దుర్తిమాణిక్యరావు గారు.
ఆమోదకులు: ఏ.ప్రభాకరరావు గారు.

౩. బరాయిందాపన్ను

[అ]రాష్ట్రములో ఆయాకాలమానపరిస్థితుల ను,ఆర్థిక పరిస్థితులనుదృష్టియందుంచుకొనిన వివిధ ధరములయందు వివిధ సాంతములకు ప్రభుత్వ పత్రమునతో పగబడిన బరాయిందా పన్నులు మూడు సంవత్సరములగడుచగానే అట్టిబరాయిందా కాబడినపన్నులు మాఫీలుగా పరిగణింపబడవలె యునని ప్రభుత్వపుఆజ్ఞలుండినను స్థానికాధికా రులు పరస్పరవిరుద్ధాజ్ఞల నొసగుచు రైతులను కష్ట-ఆర్థికదుస్థితిని పరకుగొనకయేతమయిష్టానుసా రముగ వడకొకసారి పైపన్నులనన్నిటినివసూలు చేయుచుండుటచే రైతులుమరింతబాధలకుగురియగు చున్నారు- కావుననుముందు బరాయించా లనిమ్ముటపడువారుగా వెంటనేఅట్టిపనులను మాఫీ చేయవలయునని ఈసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు,

[ఆ] తెలంగాణాలో చేరినపల్లగొండ,వరంగల్లు మహబూబునగరము, ఆత్రాఫ్‌బల్దా బాగాయతు జిల్లాలలోను రాయచూరుజిల్లాలో చేరిన అలం పూరుతాలూకాలోను ఈసంవత్సరమువర్షములు, కురియక పైరుపంటలునష్టపడి శిస్తులుచెల్లించుట కశక్తులైరైతులుదుర్భరస్థితిలోనుండినను మాఫీ లివ్వబడకకొన్నిప్రదేశములలో బరాయింపజేయుట వారంభముచేసినారు- ఆట్టిచర్యకు ఈ మహాసభ వారు తమఅసమ్మతినితెలుపుచు పై బరాయిందా చేయబడినపన్నులు రాబోవుసంవత్సరములో రైతులకు కష్టతరమేగాక ఆర్థికముగా అసాధ్య మైయున్నందువలన పైపన్ను లవరకైనను ప్రస్తుతవి షమపరిస్థితులలో వెంటనే మాఫీలనొసగుట అత్య వసరమని ఈమహాసభవారు ప్రభుత్వమునకట్టిగా కోరుచున్నారు-

(ఇ)ఇటులనే ౧౩౫౦ఫ, మొదలు౧౩౫౧ఫ. వరకు బాగాయతు,కరీంనగరము ఆదిలాబాదు వరంగల్లు నిజామాబాదు మొదలగు తెలంగాణాప్రాంతముల లోక్షామగ్రస్తములని ప్రకటింపబడినప్రాంత ములయందునులేక ఆనావృష్టికారణముల చేతను బరాయిందాచేయబడినపన్నులు రైతులు మిగుల ఆర్థికదుస్థితిలోనున్నను ప్రభుత్వమువారు ఇంకను మాఫీచేయకుండుటకు ఈమహాసభవారుతమగాఢ విచారమును తెలుపుచు పైపన్నులనన్నిటిని వెంటనే మాఫీచేయవలయునని కోరుచున్నారు.

ప్రతిపాదకులు: మందుముల రామచంద్రరావు గారు. ఆమోదకులు: పోల్కంపల్లి వెంకటరాం రావు. కంచినేపల్లివెంకటరాంరావు గార్లు.

౪. విద్యాసమస్యలు

సప్తమాంధ్రమహాసభచే అంగీకరింపబడినతీర్మానమును ప్రభుత్వదృష్టికి తెచ్చుచు ప్రభుత్వవిద్యా విధానములో ఈక్రిందిమార్పులు చేయవలయునని ఈమహాసభవారు కోరుచున్నారు.

[అ] బాల,బాలికలకందరికిని ఉన్నతవిద్య పూర్తియగువరకు వారివారి మాతృభాషలలో బోధించుటకు ఏర్పాట్లు గావించవలయును.

[ఆ] ప్రతివిద్యార్థియు తనమాతృభాషయేగాక ప్రాంతీయభాషను విధిగా నేర్చుకొనవలయునను నిర్బంధనము చేర్పరచవలయును.

[ఇ] బాలబాలికలకు ఉన్నతవిద్యలయందు భాషలో నేర్చుకొనవలయునను నిర్బంధమును తొలగించి ఇంగ్లీషు ఉర్దూ,హిందీభాషలలో నేదేనొకదానిని విద్యార్థులు ఇచ్ఛానుసారముగా నేర్చుకొనుటకు అవకాశముండు నటులచేయుటకును, తెలుగుభాషయందు ఒక పాఠము వెంటనే ఆరంభింపబడవలెను ...
వలెను

[ఈ] సివిల్‌సర్వీసు మొదలగు ప్రజాసామాన్యముతో సంబంధముకలిగియుండు ప్రభుత్వోద్యోగుల నెన్నుకొనుటలో దేశభాషలకు ప్రాంతీయభాషలకుకూడా ఉర్దూ, ఇంగ్లీషుభాషలలో కన్న ఏమాత్రము తక్కువస్థానముయివ్వకూడదు

ప్రతిపాదకులు: కంచినేపల్లి వేంకటరాంరావు గారు,
ఆమోదకులు: ఆ-వేంకటదత్తాత్రేయ శర్మగారు,

౫. హరిజనోద్ధరణము

తెలంగాణములోని హరిజనులదుస్థితిపైకి ప్రభుత్వమువారిదృష్టినిమరలచ్చుచు హరిజనుల ఆర్థిక, సాంఘిక విద్యాభివృద్ధికొరకు తగినకార్యములకు కల్పించవలయునని ప్రభుత్వమువారికి ఈమహాసభవారు నిర్దేశించుచున్నారు.

హరిజనోద్ధరణలో ఉన్న ఆటంకములు,వాటిని తొలగించుటకు తగిన సాధనోపాయములు కను గొనుటకు ఉపసంఘముద్వారా విచారణచేయ వలయునని స్థాయిసంఘమువారికి ఈమహాసభవా రు నిర్దేశించుచున్నారు-

ప్రతిపాదకులు: అరిగె రామస్వామిగారు.
ఆమోదకులు- కొమరగిరి నారాయణరావు, కోదాటి నారాయణరావుగార్లు-

౬. మద్యపాన నిషేధము

మద్యపానమువలన తెలంగాణాప్రజలు నైతికముగా ఆర్థికముగా హీనాతిహీనస్థితిలోనున్నారు. కావునఆంధ్రమహాసభలచే అంగీకరింపబడినతీర్మానములను మరలప్రభుత్వమువారిదృష్టికి తెచ్చుచు ఏదేని ఒక జిల్లాలోనైనను సంపూర్ణముగ మద్యపానమును నిషేధించవలయునని ఈమహాసభవారు కోరుచున్నారు,

ప్రతిపాదకులు- అరిగె రామస్వామి గారు.
ఆమోదకులు-కొమరగిరి నారాయణరావు, కోదాటి నారాయణరావుగార్లు-

౭. సర్ఫెఖాస్ పరిపాలన

ఖాల్సా,సర్ఫెఖాస్-రెండును ఒకేప్రభుత్వముగారి పాలనలో యుండి రెండింటిలో ఏమియుభేదము లేదనిచట్టములద్వారా నిర్ధారణ చేయబడినను ఖాల్సా ప్రజలకు అప్పుడప్పుడు వెలువడే ఉత్తరువులు, గస్తీలు సర్ఫెఖాస్‌లో అమలు జరుగుటలేదు-కావున ఈక్రిందిఏర్పాట్లు చేయ వలయునని ఈమహాసభవారు సర్ఫెఖాస్ప్రభుత్వ మువారిని ప్రార్థించుచున్నారు-

(అ) మాలుపరిపాలనాశాఖకు సంబంధించిన ప్రతిగస్తీనియమములు, ఖవాయిదులు సర్ఫెఖాసు లోకూడ తక్షణమే అమలులోనికిరావలయును-

(ఆ) విద్యలలోగ్యము మున్నగుప్రజోపయోగ నిర్మాణశాఖలపై ... ఆయాశాఖలకు సంబంధించిన సర్కారు ప్రభుత్వము యొక్క పర్యవేక్షణ కింద ఉండి, అన్ని సౌకర్యములు సర్ఫెఖాసులోకూడ లభించునట్లుచేయవలయును.

ప్రతిపాదకులు: డి- రామారెడ్డి గారు;
ఆమోదకులు: పి.పి-ఎల్-గుప్తగారు-

౮- వెట్టిచాకిరి

సుమారు ౧౫సంవత్సరముల క్రితమే ప్రతిఫల మివ్వనిది వెట్టిచాకిరిఅనికొనబడును మ-మ-వ- ప్రభువుగారిఫర్మానాననుసరించి ప్రభుత్వమువారు ఆజ్ఞనుప్రసాదించినను దానిపై అమలుజరుగుటలే దు-ఇందుకు కారణము ప్రస్తుతము రాష్ట్రములో బలోతాదార్లతోను ఇతరఉద్యోగుల చేయువారి తోను నిర్బంధముగా వెట్టిచాకిరిచేయించుటయాచా రమును ఉద్యోగస్థులనేగు విధానమే ముఖ్య కారణము ఈపద్ధతి బీదప్రజలలో నొకవిధ బానిసత్వమును సాగించుచున్నది. కావున నిర్బంధముగాపనిచేయు ఈపద్ధతినిరద్దుపరచి అసమ్మతియగు నీదాస్యమును పూర్తిగాతొలగించవలయునని ఈ మహాసభవారు ప్రభుత్వమును ప్రార్థించుచున్నారు

ప్రతిపాదకులు: బద్దికోటలక్ష్మయ్యస్వామిగారు.
ఆమోదకులు:డి- సుబ్బారావు.
బద్దం వెంకటేశ్వరగుప్తగార్లు.

౯- గ్రామప్రజల కనీసపుఅవసరములు

మనరాష్ట్రములోని పల్లెటూరిప్రజలేపట్టణా లమితిమీరినవ్యయ భారములుభరించుచు ఉన్నత నాగరికత, సభ్యత, నగరఅవసరములు పూర్తిచే యుటకు తోడ్పడుచున్నను పల్లెటూరిస్థితిగతులు ఏవిషయములోనైనను అభివృద్ధిసూచకముగా ఉత్సాహప్రదముగ లేనందున ఈమహాసభవారు తమవిచారమును పల్లెటూరిప్రజలతోసానుభూతి ని తెలుపుచు ప్రభుత్వమువారిని కనీసముఈక్రింది సౌకర్యములైనా కల్పించ వలయునని కోరు చున్నారు:—

౧ శాస్త్రపూర్వకమైనదేశీయవైద్య సహాయ ములభించుటకు ఆయుర్వేదములందరును వైద్యులతో ను ఆనుకంపికముగా మంత్రసాని పనిచేయువారి కిని అవసరశిక్షణయిచ్చి ఉపకారవేతనములనియ్య వలయును-

౨, కనీసము గ్రామమునకొక పాఠశాలను దానికనుబంధముగా ఒక పఠనాలయమును స్థాపించవలయును-

౩, గ్రామములలోవీధులను చుట్టుముట్టు గ్రామములకు రాకపోకలకైతోవలను అన్నికాలములయందును నాయాసముగా బద్దలుపొంద లగు నవిగచ్చిపోవునటుల చేయవలయును-

౪. జాతి,మతభేదములు లేకుండ గ్రామవాసు లందరికిని అందుబాటులోనుండునట్లుగా మంచి నీటిబావులను త్రవ్వించవలెను-

౫. వ్యవసాయ, పశువైద్యమున్నగు ప్రభుత్వశాఖలవారు కార్యవిధానములవలన రైతులకు లాభముకలుగజేయుటకై దేశీయభాషలలోఆయా విషయములనుగురించి వివిధగాకరపత్రములను ప్రకటించి.గ్రామాధికారులద్వారా మరియుస్థానిక బడిపంతుళ్ళద్వారా గ్రామవాసులకు ప్రబోధము చేయవలెను- కనీసము సంవత్సరమునకొకసారైన ప్రతిగ్రామమునందు విజ్ఞానవ్యాప్తికై యాత్రిలేదీకములద్వారా ప్రదర్శనములు జరిపించవలయును-

౬. టపాఖానాలుస్థాపించబడినచోటపాద్వారా ఉత్తరప్రత్యుత్తరవ్యవహారములు జరుపు కొనుటలవాటుపడి స్వయంపోషకమైనదిగా నుండును- ప్రథమదశలో ప్రభుత్వమువారు కొంత లోటును భరించినను కనీసము వేయిమంది జన సంఖ్యగలగ్రామములన్నిటిని ఎట్టిషరతులులేకుండా టపాఖానాలు ఏర్పాటు చేయవలయును. టపాఖానాలేనిగ్రామాలలో కనీసము వారము నకుమూడుసారులైనను టపాసంచేఏర్పాటు చేయవలయును-

ప్రతిపాదకులు కొమరగిరి నారాయణరావుగారు,
ఆమోదకులు మిర్యాల నారాయణగుప్తగారు-

౧౦ రేడియో

ప్రస్తుతఅంతర్జాతీయ పరిస్థితులనున్నితముగు బట్టిరష్యామంత్రి ముఖ్యనగరకపాట్రైమౌక కేంద్రములకును పల్లెలకును ఎప్పటివార్తలప్పుడే తెలి యుచుండుట ముఖ్యావసరము విమానదాడిపరం, తత్ప్రోపాయములను తెలిసికొనుటయు మిక్కిలి అవసరము- పల్లెలలో ప్రజలుమందు అసత్యవార్తలచే సాంఘికజీవనములో చిక్కులు ... వ్యాపించును- ... నలత్యము చేయకుండా త్వరలోనే తెలంగాణా ప్రాంతమునందుకూడ రేడియోస్టేషను ఏర్పాటు చేయవలయునని యును, మరియు ఈఏర్పాట్లు జరుగులోగా హైదరాబాదు రేడియోస్టేషను తెలుగు ...

సప్తమాంధ్రమహాసభ తీర్మానములు

(పండవ పేజీ తరువాయి)

ద్వారా వీలైనంతవరకు తెలుగులో వైద్యసౌకర్యములు కలుగ జేయవలయుననియును మహాసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

ప్రతిపాదకులు — కాళోజీ నారాయణరావు గారు
ఆమోదకులు — వేదుమూరి జగన్నాధరావు గారు
— వెల్దుర్తి మాణిక్యరావు గార్లు

౧౧ పన్నులతగ్గింపు

౧— తెలంగాణాలోని జేబుబావులీ జేసహార్కంభూములపన్నులు శాస్త్రయుక్తమైనవిగాకే యుండుటను బ్రిటీషుపరిసర ప్రాంతభూములపన్నులకన్న అత్యధికముగానున్నందునను తెలంగాణా ప్రజలు చిరకాలమునుండి పన్నులతగ్గింపునకై చేయుచుండిన కోరికలవిషయమున దాదాపు నాల్గు సంవత్సరములక్రితము విచారణకమిటీ ఏర్పాటు చేయబడెను. సప్తమాంధ్రమహాసభలో మనవమాంధ్రమహాసభలోను ఈవిచారణకమిటీలో ప్రజలపక్షమున అనధికారసభ్యులను చేర్చుకొని యావద్విషయములను బహిరంగముగావిచారించి తుదినిర్ణయము చేయవలెనని కోరికకోరిక అను అంగీకరించి విచారణజరుపనందుకును విచారణకమిటీఏమి సూచనలుచేసి ఏమిపరిష్కరించినది ఇంతవరకు బహిరంగపరచనందునకును ఈమహాసభవారుతమ అసమ్మతిని తెలుపుచు తెలంగాణారైతుల కష్టనివారణకై ఈక్రిందసౌకర్యములుకలిగించవలయునని ప్రభుత్వమునుమరలమరల కోరుచున్నారు—

(అ) పాశెక్కు సార్కారుభూములక్రింద శాశ్వతఖుష్కీపన్నునిర్ణయించి సార్కారుభూములకు? పాక్కానీయబడు(?) రోజుల నీటిపన్ను మద్రాసురాష్ట్రములోవలె తీసికొనగలఏర్పాటు చేయవలయును పన్నులనిర్ణయముకూడా తెలంగాణాప్రాంతములో గల మద్రాసురాష్ట్రపు భూములకన్న మించకూడదు—

చెరువులు

(అ) చెరువులక్రిందసార్కారుభూములకు నేటి విధానము తొలగించి నిర్బంధముగా తరీసేద్యము చేయుటకు పునర్విచారణచేసి తుదికార్తెగా నిర్ణయించవలయును తర్వాత నీరువచ్చినచో ఆకారణముగా పరావా ఉన్నదనుచెపమున పన్నువిధింపకూడదు.

కుంటలు

(అ) ఒకసారినిండిన ఫసల్ మొత్తమునకునీరు సరిపోజాలని కుంటలక్రింది సార్కారుభూములను రైతుఇష్టమువచ్చినసేద్యము చేయవచ్చును— సేద్యముచేయనిచో పన్నువిధించకూడదు— పైచెప్పు కుంటలక్రిందితరీభూమమాత్రము ఎట్టిస్థితిగతులందైనను ఎనిమిది రూపాయలకంటె మించకూడదు.

౨— పాత,కొత్త ఖాలి, అదమాల్ బేరూన్ ఆయాకట్టు మరియుముస్తరికాజాగ్య మొదలగు విభేదములతీసివేసి చావుల? క్రింద సేద్యముచేయబడు భూములపై సరిగ్గా బుడ్కి, యాతం బొంది, మొత్తవారుకాల దుబ్బకోల్ప ప్రకారం బలలబోయి కాలువకష్టముచే నీటిపారుదల బడుభూములపైనను మరియు కొద్దిపాటి బుగ్గలులకట్టి వర్షపునీటితో తరీసేద్యము చేసిన పరిసరప్రభూముల ఖుష్కీధారలనే తీసికొనవలయును—

౩— ఖుష్కీభూములపై ప్రస్తుతమున్న పన్నులో మూడవభాగము తగ్గించవలయును—

౪— రైతులుతమభూములలోకుంటలు చెరువులు కాల్వలు మొదలగునీటివసతులు అనుజ్ఞపొందకలయునను నిర్బంధముతేసి దానికయ్యే ... ఆక్రింద సేద్యపుభూములపై ఖుష్కీపన్నుతీసికొనవలెను

౫— పటాభూము పై రైతులందరు కొంతమువేసి సహకారపద్ధతుల ... రైతుహక్కులు దారు గోళకిసద్విషయమై తెలియజేయవలయును ... నైవనేమి మద్రాసురాష్ట్రమునందలి పట్టా మంజూరి ఎటువంటి లేకు పెడితే చేయవలయును

పటాభూములలోవుండే అడవులపైనను భూస్వత్వములపైనను రైతున. సంపూర్ణాధికారముండవలయును ... ఉపయోగించుకొనుటకు వానిని అమ్ముటకును కొట్టివేయుటకును సర్వాధికారములు రైతుకుండవలయును—

౬— దేశవార్కు భూములలో అవసరపడ్డమున బావిలేక ఇతరకాలువపైనుటిచే సేద్యముచేయు రైతులు మరలకోరిన పట్టిసీటితో సేద్యము చేయవలసివచ్చునని పార్కునీరుతీసికొన్నా ఆ తనికీపనిముప్పన్నుతగ్గించవలయును అదేపరిస్థితిలో మూడు నెలలవరకు రైతుకు ఎట్టినీరు తీసికొనవలసి వచ్చినను పలికినేని ఎనిమిది నెలలవరకునైనా ... సార్కుని తీసికొన్నా అతనినుండి ఖుష్కీధారామాత్రమే తీసుకొనవలెను

౭— పైవిధముగా రైతుపైన్నభారమును త గ్గించ ... అమలులోకి ... ఆవి యన్ని పన్నులను తరువాత మిన్నుకుల పన్ను నవిధించియు పూర్తిచేయవలయును—

ప్రతిపాదకులు,— మామిళ్ళపల్లి కేశవరావు గారు
ఆమోదకులు, పల్లెర్లహనుమంతరావు గారు ఎర్రమైలారం—నారాయణరెడ్డిగారు. యాద

౧౨ రాజ్యాంగ సంస్కరణములు

ప్రభుత్వమువారిచే ప్రకటింపబడినరాజ్యాంగ సంస్కరణములు మిక్కిలిఅసంతృప్తికరముగను నిరాశాజనకముగను దేశాభివృద్ధికి హానికరముగనున్నవి—ప్రజాస్వామికసిద్ధాంతములకు కించుస్థానములేకపోవుటయేగాక అట్టిసిద్ధాంతములకు ప్రతికూలమగు ఫాసిస్టుసిద్ధాంతిపువాదులకై సంస్కరణలయందనలు నిర్మాణింపబడియున్నవి— ఫాసిస్టురాజ్యాంగవిధానమునందుండుమున్న పూర్వక్రమాలినిర్వహమేర్పరుపబడి యున్నది ప్రస్తుతము అమలులోనికి రానున్నరాజ్యాంగసంస్కరణములలోని అంతర్భాగముతైనజిల్లాకొన్సిలులతోను మరియుసరళాసంఘములతోను ఇకముందుఅమలులోనికిరాబోవు ఇతరఅంతర్భాగములతోను ప్రజలకేలాటిసంబంధముండకూడదని ఈ మహాసభవారుదేశీయులను హెచ్చరించుచున్నారు

మలాకాపురమహాసభ తర్వాత ఉద్భవించిన అంతర్జాతీయపరిస్థితులను దృష్టియందుంచుకొని ఫాసిస్టుదురాక్రమణకర్తలకు ప్రతికూలంగా దేశీయులను సమీకరించేఉద్దేశ్యముకూడాదృష్టియందుంచుకొని ప్రభుత్వమువారు సంస్కరణలయందు క్రిందిసవరణలనుకావించినచో మలాకాపురతీర్మానము పునరాలోచించుటకు ఈమహాసభవారిన స్థాయిసంఘమున కధికారమిచ్చుచున్నారు.

౧ శాసనసభలు స్థానికసంస్థలు ప్రజాస్వామికసిద్ధాంతములమీదఆధారపడి ప్రాంతీయపద్ధతి (Terrotrial basis)నఎన్నికలుజరుప బడవలయును—

౨ ప్రజాసామాన్యముచే ఎన్నుకొనబడిన శాసనసభాసభ్యులనుంచి మంత్రివర్గమును నియమించవలయును.

3 రాష్ట్రీయాభివృద్ధికి హిందూమహమ్మదీయ సఖ్యతఅవసరముకావున నిర్దుష్టమైనసమిష్టిఎన్నికవిధానమును ప్రవేశపెట్టవలయును

౪. సంపూర్ణపౌరస్వాతంత్ర్యహక్కులను ఇవ్వవలయును—

ప్రతిపాదకులు, పోల్కంపల్లి వెంకట్రాంరావు.
ఆమోదకులు: రాజబహద్దరుగౌడు—పులిజాల వెంకటరంగారావు— రావినారాయణరెడ్డి మందుముల నర్సింగరావుగార్లు.

అంతర్జాతీయ పరిస్థితులు

అంతర్జాతీయపరిస్థితులు మునుకూరతచే అమానుషమైన ఫాసిజంయొక్క ప్రమాదము హైదరాబాదురాష్ట్రమునకు సమీపించినదని ఈమహాసభవారు అభిప్రాయపడుచు ఈవిషయమున ప్రభుత్వమువారు పూనుకొని ప్రారంభించిన సన్నాహములకు స్వాగత మొసగుచున్నారు సికింద్రాబాదు రక్షణహిందూదేశమునకు ఒకముఖ్యమైనకేంద్రముగానున్నందునను యుద్ధజ్వాలలు భారతదేశమునకు సమీపించినకారణమునను హైదరాబాదుసంస్థానముకూడా ఎప్పుడో ఒకప్పుడు శత్రువైనికదాడికిగురిఅగుట అసాధ్యమైనది యనుకొనబట్టిఇట్టి ప్రమాదములనుగమనించి విమానదాడి రక్షణలయందు దేశరక్షణకై ప్రజలకుసహాయపడుటకు ... విధ ... ... దేశపరిస్థితులు ... ముఖ్యముగా ... ప్రజలయందు ఒకవిశ్వాసమైన నిస్పృహాపుట్టుచున్నది—ఇట్టిపరిస్థితులనుదృష్టియందుంచుకొని యీప్రజలతోసహకారముతో దేశరక్షణకొరకుముఖ్యప్రణాళికై ప్రభుత్వమువారిని మహాసభవారు కోరుచున్నారు

ఈప్రయత్నములు ముందే జరుగవలసియుండెను— ఇప్పటికీ తీవ్రమైన సన్నాహములు పూనుకొనుటకు ... ప్రభుత్వము ... ప్రయత్నములకు పూనుకొనుటయేగాక మొత్తముప్రజాహితసంస్థల సహకారముపొందు ... ప్రజలు ... ఇట్టి ప్రమాదములను ... ప్రభుత్వమువారికి ... పూనుకొనుటకును ఈమహాసభవారు కోరుచున్నారు—

విమానదాడిరక్షణ, మరియుదేశరక్షణ వ్యవస్థకేవలము సర్కారు ప్రవర్తనములుగాగాక ఆత్మరక్షణకార్యరూపములోనికి తెచ్చునట్లు ప్రజలుగా అంతటిసవరణలుఏర్పాటుచేయవలెను బాంబుల అగ్నిప్రమాదములనరికట్టుట, నిప్పారుల్చుట నిప్పు అంటుకొనుట ... చల్లార్చుటకు సత్వరవైద్యసహాయము చేయుటకొరకు ప్రత్యేక ప్రత్యేకదళములేర్పాటుచేయవలెను. ఇంతేగాక ప్రజాసేవకేదరక్షణచేయువారి అంటికొనదళములుకూడా ఉండవలయును— బాంబుప్రయోగముచే ప్రజలకు కలుగునట్టి అందోళనను ... ఎల్లరికైవిచక్షణారహితమైన రక్షణకేంద్రముల వ్యవస్థ ...

... తో ... ... దుము ... ప్రధాన ... ... నీ ... తిహా ... టికి స్థానిక ప్రజాహితసంస్థలు మరియుకార్యకర్తలసహకారముతోదేశము ... పింపబడుట మిక్కిలియవసరమని ఈమహాసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు

ప్రతిపాదకులు — మందుముల నర్సింగరావు గారు
ఆమోదకులు — పులిజాల వెంకటరంగారావు గారు

మిత్రమండలితో సానుభూతి

ఫాసిజంయొక్క పైచ్యమును, పశుత్వమును దృష్టియందుంచుకొని స్వాతంత్ర్య రక్షణార్థము ఫాసిజం,నాజీజంశక్తులతో యుద్ధమొనర్చుదేశములతో ఈమహాసభవారు సానుభూతిని బోధించుచున్నారు

ఎన్నటికైనను ఫాసిజంయొక్క ఆపాయమును రూపుమాపనున్నవారు చైనీయులు, యోధులగురవ్యులు పరులగు బ్రిటీషుఅమెరికాదేశీయులు మరియు ఆక్రమితరాజ్యముల జనసామాన్యపు సమష్టియుద్ధప్రయత్నములను ఈ మహాసభవారు శ్లాఘించుచున్నారు—ఫాసిజం, నాజీజంల ప్రతిఘటించి మానవసమాజమును శాశ్వతదాస్యమునుండియు, అధఃపతనమునుబొందించు వ్యవస్థనుండియు, విముక్తిగావింపప్రయత్నించుచున్న దేశములతో ఈమహాసంపూర్ణ సానుభూతిని కలిగించుచున్నది.

ప్రతిపాదకులు: రావినారాయణరెడ్డి గారు.
ఆమోదకులు, కామ్రేడ్ సత్యదుత్తంగారు
పోల్కంపల్లి వెంకట్రాంరావు గారు

గ్రంధ దానము

నల్లగొండజిల్లా, మిర్యాలగూడెం తాలూకా గూడూరుగ్రామములో ఒకగ్రంథాలయము స్థాపించియుంటిమి.అట్టిగ్రంథాలయమునకుస్థిరముగ అందులకై యిదివరలో కొందరుదాతలు గ్రంధములుదానముచేసిరి-ప్రస్తుతము మాగ్రంధాలయమునకు రా॥ నూకలరామరెడ్డిగారు ౧౨౫రూపాయల విలువగల (3౫)గ్రంధములును, నూకలబుచ్చిరాంరెడ్డిగారు ౧౧౫రూపాయల విలువగల ౭ గ్రంధములునిచ్చినారు—దానముచేసిన దాతలకు మాగ్రంధాలయపక్షమున కృతజ్ఞతావందనములర్పించుచున్నాము

ఇట్లు విధేయుడు
యస్. యస్. రావు

దేవాలయ నిర్మాణము

(ఒ—వి.)

తూర్పుగోదావరి జిల్లాలో చింతలూరుగ్రామమందు వేంకటేశ్వరర ఘూర్జరవినయము యజమానులగు "వైద్యరాజ" శ్రీసింహాద్రి వేంకటేశ్వర్లుగారు ౧౫వేలరూప్యములు ఖర్చుచేసి ఆంధ్రదేశమందు ప్రప్రధమమున శ్రీధన్వంతరిదేవాలయమును ప్రతిష్టించిరి— ధన్వంతరివిగ్రహముకాశీనుండి పాలరాతితో సుందరముగా తయారుచేయించినది తెప్పించబడినవి— వేంకటేశ్వరదిక్పాలకదేవాలయములుగూడా ధన్వంతరిదేవాలయమునకుప్రక్కలను కట్టించబడినవి— ఈదేవాలయము ఆగ్రామములో ఒకపెద్ద కోనేరుఒడ్డున విశాలమైనస్థలములో కట్టబడెను. వీటిచుట్టున్న పెద్దప్రాకారముకట్టబడెను.

ఈదేవాలయమునకు నిత్యదీపధూపనైవేద్యములకుగాను శ్రీవేంకటేశ్వర్లుగారు రు ౧౨౦౦౦ లు విలువగల మాన్యభూమిని రిజిష్టరుచేసి, వ్రాయించియిచ్చిరి దీనినుండి సాలీనాఏకాలమందైనా రు౫౦౦లు ఆదాయమువచ్చును—

దేవాలయప్రతిష్ఠ ౩౦ మందిసుప్రసిద్ధపండితులు, ఋత్విజ్జులచేచేయబడెను— స్వస్తి శ్రీచిత్రభాను నామసం॥ వైశాఖశు॥ సప్తమిగురువారము ౨౩—౪—౪౨లో పంచరాత్ర దీక్షముగిసినది. ఈ ౫ రోజులలోను సమస్తజాతులకు అనేకమారు ౧౫ వేలకుండికి షడ్రసోపేతముగా సంతర్పణలు జరిగెను— ఆఖరురోజున సుమారు ౫౦౦లు వేదశాస్త్ర గీర్వాణాంధ్రములయందు విద్వత్కలిగిన పండితులచే శ్రీవేంకటేశ్వర్లుగారును అనుజాఖ్యనామములను ఋక్కులు శ్లోకములు, పద్యములు,గద్యలలోనుతింపబడిరి— వారిఅర్హతనుతెలిసి శ్రీవేంకటేశ్వర్లుగారు పండితులను సత్కరించిరి. దేవాలయప్రతిష్ఠ, భూదాన సంతర్పణలకుగాను సుమారు రు౨౦౦౦౦ లు ఖర్చుచేయబడెను— పండితసభ పక్రమముగా శ్రీన్యసింహదేవర సత్యనారాయణగారి అధ్యక్షతను జరిపించబడెను—

శ్రీ ఎల్లారెడ్డిగారిపై రాజద్రోహనేరము త్రోసివేయబడినది

(స్వ—వి.)

వరంగల్లు సెషన్ న్యాయస్థానములో అసిస్టెంట్ సేషన్ జర్కా? సూత్రము ౧౨౪ మరియు ఇతరసూత్రముల కారణము శ్రీబద్దం ఎల్లారెడ్డిగారిపైనడచుచున్న అభియోగములో ౧౧ వతేదీనాడు, విచారణజరిగెను— బోలీసుపక్షమున తెలిపిన సాక్ష్యలిపి పోలీసువచేలుపై ఆక్షేపవాల్లు జరిగిన తర్వాత నేరస్తునిపక్షమున శ్రీపోల్కంపల్లి వెంకట్రాంరావుగారు వాదించిరి— పిమ్మట సెషన్ న్యాయాధికారిగారు అభియోగమును కొట్టివేసిరి.

వేరేఅభియోగములో నిరసిల్లా న్యాయస్థానమునయివ్వబడిన శిక్షవిషయములో యుండే సెషన్ సందుమూలాధారమైనది. విచారణకై ౧౫ వ అప్పుడు వర్పాటైనది—

శ్రీ వెం॥ వేంకటేశ్వర్లుగారు కవిదర్శిదంద్రుడు ధన్యుం. శ్రీ వేంకటేశ్వర్లుగారిని వారికుమారులను, వంశీయులను శ్రీధన్వంతరి ఆరోగ్యములు వేంకటేశ్వర్లుస్వామి ఐశ్వర్యములనుయిచ్చి బ్రోవగలందులకు సర్వేశ్వరుని మనసారా ప్రార్థించుచున్నాను.

గోలకొండ పత్రిక

చిత్రభాను సం|| అధిక జ్యేష్ఠ బ|| ౩ సోమవారము

ఉర్దూ హుయాము

హైదరాబాదు ప్రభుత్వమువారు ఫైనాన్సుగష్తీ ౧౫ తేది ౩౦ ఖుర్దాదు ౧౩౫౧ నాటిది ఇప్పుడు ప్రకటించియున్నారు. దాని ద్వారా సర్కారీకచ్చేరీలలో ఇకముందు ఇంగ్లీషుకు స్థానముండగూడదనియు అంతయు ఉర్దూలోనే యుండవలయుననియు శాసించియున్నారు. ఇట్టిఆజ్ఞలు ౧౩౦౩ హిజరీలోను, ౧౩౩౧ హిజరీలోను చేసి యుండిరనియు ఇదేగష్తీ (సర్క్యులర్)లో తెలిపినారు.

ఇప్పుడు శాసించుచున్న గష్తీలోని ముఖ్యాంశములను మొదలు తెలుపుచున్నాము

అన్నికచ్చేరీలలో ఉర్దూభాషయే ఉండవలెను. ఇంగ్లీషు ఈక్రిందిసందర్భములలోమాత్రమే యుండగలదు, ౧ బయటిదేశములతో వ్యవహరించినప్పుడు ౨. రైల్వేశాఖావ్యవహారములలో ౩. రిసిడెన్సీవ్యవహారములలో ౪. స్టేటుబెంకులో ౫. మంత్రిసభలో ఉర్దూరానిమంత్రులుంటేవారు తమ అభిప్రాయములను తెలుపుటలో ఇంగ్లీషును వాడవచ్చును. తక్కినదంతయు ఉర్దూలోనే ఉండవలెను ప్రభుత్వనివేదికలు బయటికిపంపే వాటిసి మాత్రము కొన్నిప్రతులవరకు ఇంగ్లీషులో ముద్రించవచ్చును. సర్కారీక్యాలెండర్లలో మొదటఫసలీ తేదీలు, తర్వాత హిజరీతర్వాత ఇంగ్లీషు తేదీలివ్వవలెను.

ఈవివరములనుబట్టి ఇంగ్లీషునువిల్లెనంతవరకు పూర్తిగా తొలగించుచున్నారని విశదమగుచున్నది. ఉస్మానియా విద్యాపీఠములోని వ్యవహారములను గురించి ఈగష్తీలో చాలాకోపంతోకూడిన విమర్శచేసినారు"ఉస్మానియావిద్యాపీఠములో ఇప్పుడు ఇంగ్లీషులో వ్యవహారములుజరుగుచున్నవి.అదిఅత్యధికముగా ఆక్షేపణీయమైయున్నది. ఏపునాదులపై ఈపీఠాన్ని స్థాపించినారో వాటినేపెకలించివేసిన దగుచున్నది" అని వ్రాసినారు. అనగా ఉర్దూప్రాధాన్యతకల విద్యాపీఠములో ఇంగ్లీషెందుకు. అది పునాదిని ఊచికూచి కదిలించివేయుచున్నది అని కదావాపోయినారు. ఈతర్కం మాకు బాగా మనసుకెక్కుటలేదు. ఉస్మానియా విద్యాపీఠములో ఇంగ్లీషును బాగా చెప్పించుచున్నారు. ఇంగ్లీషు ప్రొఫెసర్లు ఒక్కొక్కరు నెలనెలకు ౯౦౦ నుంచి ౧౦౦౦ లేక ౧౫౦౦ వరకు పుష్కలమైన జీతాలుతింటున్నారు. ఈవిద్యాపీఠకళాశాలలో లక్షలు విలువచేయు వేలకొలది ఇంగ్లీషుగ్రంథాలుకల గ్రంథాలయాలున్నవి. ఏటేట దేశాంతరములనుండి ఒక్కొక్కరికి దినానికి ౧౦౦౦ రూ|| వరకు కూడా నోముకొని గిట్టుముగా ఇంగ్లీషులో ఉపన్యాసాలుకొట్టేవారిని పిలిపించి విద్యార్థులకు ప్రత్యేకోపన్యాసాలు వినిపించుచున్నారు. ఇదంతయు మనవిద్యాపీఠపునాదులను పడగొట్టునట్టివికావా? వీటినికూడా తొలగించవలెను. విద్యాపీఠకళాశాలలన్నిటిలో ఇంగ్లీషునుపూర్తిగాలేకవేయవలెను. ఇంగ్లీషుద్వారా బోధించే ప్రొఫెసర్లను సైలుటికొట్టిచ్చి పంపించివేయవలెను. ఇదివరకే మొదలైయింది గాని ఇకముందు ఇంగ్లీషుగ్రంథాలు తెప్పించగూడదు.

లెక్కలకచ్చేరీలలో అంతాఉర్దూ లెక్కలేఉండవలెనన్నారు. ఇది పసందుగాఉన్నది. కాని దానినిగురించి ఒకమాట, సాధారణముగా ఉర్దూవ్యవహారాలన్నింటిలో ఉర్దూఅంకెలను వాడుటలేదు. అరబ్బీఅంకెలను వాడుచున్నారు. దానివలన లెక్కలుతొందరగా సాగనేరవు, వాటిని వాయుట కష్టము కూడుట తీసివేయుట భాగించుట గుణించుటఅను నాలుగులక్షణాలలోను ఇది చాలాయిబ్బంది కలిగించును. ఈ అంకెలు ఒకనియమముపై ఆధారపడినవికావు. ఒక్కొక్కదానికి ఒక్కొక్క రూపము. అరబ్బీ కూడా మనకు ఇంగ్లీషువలెనే అన్యభాష. మరిగష్తీలో అరబీకి అపవాదసూత్రమేమి ఏర్పాటుకాలేదు. కావున లెక్కలలో ఉర్దూఅంకెలనేవాడుట చాలాసౌకర్యముగానుండును. దీనిని బాగా ప్రభుత్వమువారు స్పష్టముచేసి అన్నికచ్చేరీలకు తెలియజేసి ఇకముందు అరబీఅంకెలు వాడగూడదని శాసించగలరు.

ఇంగ్లీషును రాష్ట్రమునుండి ఉద్వాసనచేయుటలో మాకువిచారము కాని సంతోషముకాని రెండునులేవు. ఈవిషయములో మేముచిర్ద్వంద్వ తత్వమును అవలంబించియున్నాము. ఇంగ్లీషునుసమర్థించేదానికి మేమెవరము? ఇంగ్లీషుకు జగద్వ్యాపకశక్తియున్నది, దానిస్థితిని అదిచూచుకొగలదు. ఇక మాకు జోక్యమున్నది ముల్కీభాష. మేము ఉర్దూకు ప్రతికూలురముకామని పలుమారు చెప్పినాము. కాని మా మాతృభాషలను మేము గాఢంగా ప్రేమించుచున్నామనియు వెనువెంటనే పలుమారు తెలిపియున్నాము. మేముఎక్కువ సంఖ్యలోయున్నాముకాబట్టి మాభాషలకు ప్రాముఖ్యతనివ్వండి అని మేము చెప్పము. ఉర్దూను నూటికి ౧౦ మందియే మాట్లాడుచున్నారు కాన దానినితొలగించండి అనిమేము చెప్పనేచెప్పము. సర్వవిధాల కచ్చేరీలలో ఉర్దూనేపెట్టండి అని మేము చెప్పుచున్నాము. కాని మాముల్కీభాషలకుకూడా ఏమైనాకొంతైనా అధీనస్థానమైనా ఉన్నదా అని అడుగుచున్నాము.

ప్రభుత్వము ప్రజలకొరకేర్పడినట్టిదేకాని ప్రజలను ప్రభుత్వముకొరకే పరిత్యేకించి బ్రహ్మదేవుడు సృష్టిచేయలేదు. కచ్చేరీలు ప్రజలసౌకర్యాలకేగాని ప్రజలుకచ్చేరీల సౌకర్యాలకుజన్మమెత్తలేదు. అధికారులు ప్రజలసేవకులేఅను భావము చేతవారికి పుష్టిగాజీతాలిచ్చుచున్నారు కాని అధికారులు జీతాలకొరకేర్పడలేదు. మరియు ప్రజలను అధికారులసౌకర్యాలకు ఏర్పడిన మేకలగుంపుకారు. ప్రజలభాషలను బాగాగ్రహించుట అధికారులవిధి. ఈసూత్రములన్ని సరియైనవగుచో వాటికనుగుణ్యముగా ముల్కీభాషలకును కొంతస్థానముండవలెను.

ఇద్దరువ్యక్తులు తమజిల్లాభాషలో పత్రాలువ్రాసుకొని రిజిష్టరీ చేయుటకు వెళ్ళిన అందలిభాషలోనే రిజిష్టరీకావలయును, అధికారికి జిల్లాభాషకూడా తెలియవలెను. లేకున్న అధికారి గోప్యాన్ని తీర్చేటందుకు మాతృభాషయే సరిగా రానిజనులు ఉర్దూను నేర్చుకోవాలను.

మరి ఉర్దూలో అవితర్కముగాకావలెనంటే వారెంతవ్యయప్రయాసలకు లోనుకావలెనో ఊహింపుడు.

న్యాయస్థానములలోని తీర్పులన్నియు ఉర్దూలోనేవుండవలెను. కాని సమనులు, నోటీసులు, దావాలు జిల్లాలభాషలలో నుండవలెను.

ఇకముందు క్రొత్త శాసనసభలు ఏర్పడనున్నవి. అందుఉర్దూరానివారలు కూడాచేరుదురు. జిల్లాసర్కారీసభలు కూడ జరుగును. అందునుఅట్టివారేబహుళముగాచేరుదురు. పంచాయితీలలోను అట్టివారేయుందురు. ఇట్టి సందర్భములలో జిల్లాభాషలకు స్థానముండునిస్పష్టముచేయవలెను. అయితే ఇవన్నీ మేము క్రొత్తగా అడుగుటలేదు. ౫౦ ఏండ్లక్రిందట ఇదేమనరాష్ట్రములోసమనులుమున్నగునవి జిల్లాభాషలలోనే పంపబడుచుండెను. బ్రిటిషిండియాలో రిజిష్ట్రేషన్ అంతయు జిల్లాభాషలలో జరుగుచున్నది న్యాయస్థాన వ్యవహారాలన్నియు ఒక తీర్పులుతప్ప తక్కినవన్నియు జిల్లాభాషలలో జరుగుచున్నవి. ఈవిధముగాచేయుటచేత ఇంగ్లీషుకు ప్రాధాన్యతతగ్గలేదు. దానిమర్యాదకు లోపము కలుగలేదు. బహుసంఖ్యాక ప్రజలసౌకర్యార్థము వారట్లేర్పాట్లుచేసినారు. అంతమేరకే ఇచ్చటనుఉండవలెనని కోరుచున్నాము. అటు చేసినచో ప్రజలుచాలా ఆనందింతురు. ప్రభుత్వమువారిని వేనోళ్ళశ్లాఘింతురు. ఉర్దూనుఎవరున్నా అసహ్యించుకొనుటకు అవకాశమేయుండదు. భాషలన్నియు పరస్పరప్రేమతో వర్తించుకొనును. ఇది హిందూముస్లిం సఖ్యతకును అత్యంతసహాయకారియగును, బ్రిటిషిండియాలో వ్యవసాయ సంబంధపరిశోధనా రైతు న్యాయశాస్త్రములు పర్కులర్లుప్రభుత్వముముఖ్యమగుఆజ్ఞలు, రైల్వేటైంటేబిల్లు మున్నగునవిజిల్లాభాషలలో ప్రభుత్వము వారుముద్రించుచున్నారు. ఇందుకుగాను ద్రవ్యమెక్కువగా వ్యయమగును నిజమే. అయితే అదిప్రజలద్రవ్యమేకదా! మరి వారి సౌకర్యాలకు ద్రవ్యము వ్యయము చేయకుంటే ఎవరిసౌకర్యాలకు వ్యయము చేయవలెను. వ్యర్థముగా ద్రవ్యము వ్యయమగుటలేదా? అట్టి వ్యర్థపు పద్ధతులను ఎన్నైనను చూపించవచ్చును. కావున ఇదొకనిరోధకాంశముకానేరదు.

ప్రభుత్వమువారు ఉర్దూను వ్యాప్తికి తెచ్చుచున్నారో అనేవిధముగా మూడు ముల్కీభాషలనుకూడ పోషించుటకు బాధ్యులైయున్నారు. పై సూచించిన విషయాలలోని అనేకాంశములను ఆంధ్ర కర్ణాటక మహారాష్ట్ర సభలుకూడా బహుసంవత్సరాలనుండి ప్రభుత్వమువారిని విచారించుచునే యున్నవి. ప్రజల కోరికలను ప్రభుత్వము మన్నింతురని ఆశించుచున్నాము.

బాలునిశవము

(స్వ. వి.) మహబూబునగరం,

వారముక్రిందట అపహరింపబడిన బాలునిశవము నేడు దొరికినది. అతని నగలు అపహరింపబడెను - శవము పాడుబడిన బావిలో దొరికినది - హంతకుడెవరో ఇంకను తెలియలేదు.

పాఠశాల కావలెను

(స్వ. వి) కొమిరెడ్డిపల్లె ౨౩-౫-౪౧ ఫ.

ఈగ్రామము మహబూబునగరం తాలూకాలో చేరినది - సుమారు(౩౦౦౦) జనసంఖ్యయున్నది కనీసము రూ. ౪౦౦౦౦ లోకల్ ఫండునకు [illegible] విద్యాశాఖవారు బాలురకై ఒక పాఠశాల [illegible] ఏర్పాటుచేసియుండలేదు - పిల్లలు చదువుకొను [illegible] అక్షరశూన్యులై మూర్ఖులుగా [illegible] పాడుచేసుకొనుచున్నారు - దయాశీలురగు ప్రభుత్వమువారు గ్రామసందర్శనచేసి ఆంధ్రములో పైచదువు చెప్పించు ప్రయత్నము చేసిన బాగుండును.

పెద్దేముల వార్తలు

(ఒక విలేఖరి) ౧౫-౫-౧౩౫౧ఫ.

గుల్బర్గాజిల్లాలో చేరిన ఈపెద్దేముల మోతాదుప్రఖ్యాతినొందిన యిందూరు గ్రామం మహమ్మదీయులకు సంవత్సరాదపండుగనమాజు చదివే యీదుగా లేకుండెను.ఇట్టియీదుగాను జనాబుఖలీసా ముస్తాజసు [తాలూకాదారుగారు] స్వంతవ్యయముతో కట్టించిరి.

కొల్లాపురంయెల్లమ్మజాతరసంవత్సరం మొన్న జేఠుగ్రహారముకనుపడిపోయినది-కలరాఅల్లకల్లోలము అసజనులుభయపడి యీసంవత్సరం యీతర గ్రామాలనుండి వచ్చలేదు-స్థానికగ్రామస్థులేమామూలుగా ప్రతిసంవత్సరప్రకారం జాతర సాగించుకొన్నారు.

యీగ్రామంలో ధాన్యపుధరలు ఎక్కువగా వున్నవి-యింకలో చింతోలినుండి తహసీల్దారుగారు కారాపైనచ్చేవారున్నారని తెలియుచున్నది.

ఇక్కడగ్రామంకీ ఎడల పూర్వపురాజులయ వారిదేవాలయముగలదు-దానికుందరపడిపోవ సిద్ధమైతే కొందరుమహనీయులు విప్పి మరమ్మతుచేసిరట-ప్రభుత్వము సెలవులేనిది యెట్లుమరమ్మతుచేసిరని విచారణ జరుపుచున్నారని తెలియుచున్నది.

తేది౧౩-౫-౫౧ నాటిగోలకొండపత్రిక పంరపేజీలో (ప్రజలకుఅధికారులఅనుమతి) రెండు విషయాలు సర్పముకాటుచేలనచనిపోవుట-హరిజనులుపడిన నీటివిషయంలోవ్రాసినవిషయాలు పెద్దెముల(గుల్బర్గా)వార్తలు అని భావింపకొనవలసినది.

ఖమ్మంతాలూకా ఆంధ్రజనసంఘము

(ఒకవిలేఖరి)

౧౬. తేది ౧౩౫౧ తారీఖున సాయంత్రము ౫గంటలకు ఖమ్మంతాలూకా ఆంధ్రజనసంఘ ప్రాథమికసభ్యుల సమావేశము జరిగి తాలూకా సంఘమునకు యెన్నికలుచేయబడినవి. ఈక్రింది వారినితాలూకాసంఘసభ్యులుగా యెన్నుకొనిరి-

అధ్యక్షుడు కొలిపాక వెంకటకిషన్ రావుగారు(వకీలు)ఉపాధ్యక్షుడు, పాదపల్లి రామయ్యగారు కార్యదర్శి -చిర్రావూరి లక్ష్మీనరసయ్యగారు సహాయకార్యదర్శి- పెండ్యాలసత్యనారాయణ కోశాధ్యక్షుడు-ఇందిరాజోయి గోవిందరావుగారు పట్టిసంఘములు,మరియు పాంతములనుంచి ఈకు కొన్న సభ్యులు:-

రావిళ్ళజానకిరామయ్య, పాటిబండరఘుపతిరావు, మండవదత్తయ్య, చావా వెంకటకోటయ్య సర్వదేవభట్లరామనాథం, మానుకొండ బుచ్చయ్య, కుర్గంటిమల్లికార్జునగుప్త, యల్లాప్రగడ కృష్ణమూర్తి గారలు.

సదానందపఠనాలయము

(స్వ-వి-) అమరవాకుల ౨౭-౫-౫౧ ఫ.

ఈగ్రామము నవపర్తిసంస్థానములో చేరినది-ఇచ్చట "సదానందపఠనాలయము" మూడుసంవత్సరములనుండి నడచుచున్నది-పూర్వముసేకరించినసొమ్ముతో ఒకకాష్ఠతక్సాలమునకొనియున్నారు- ఇప్పుడుమూలధనము కొంతమాత్రమున్నది-టపాసౌకర్యము లేనందున ఆంధ్రపత్రికలు వచ్చుచున్నవి. ఈపఠనాలయపు అధ్యక్షులవారు శ్రద్ధవహించి విరాళములకై బయలుదేరినందులకు పందలుసేకరించవచ్చును- క్రొత్తకోటలో ఒక సభ్యునిపేర ఆంధ్రదినపత్రికలు తెప్పించి క్రొత్తసంగతులను తెలుసుకొని లాభముపొందవచ్చును-ఈపఠనాలయములో కొన్నిసాహిత్యగ్రంథములు కూడా గలవు-కాని ప్రజాహితసంబంధమైనగ్రంథములెన్నిరూ సేకరింపబడవలసియున్నది-గ్రంథము అసంఖ్యసాధింపుటకై ధనముఅవసరము-ధనము సేకరించుటకు కార్యకర్తలశ్రద్ధఅవసరము.సభ్యులసంఖ్యచాలతమ్ముగానున్నది-కనీసము మాసమునకొకతూరిమైన సమావేశమునుజరిపి గ్రంథాలయముమలనగల్గులాభమును ప్రజలకు బోధింపవలయును-పత్రికలను, గ్రంథములను చదువ అభిరుచి సభ్యుల సహాయకులకు గల్పించవలయును- దీనివల్ల పఠనాలయము అభివృద్ధిపొందుటలో సందియములేదు-

— + —

పాఠశాలకు అసౌకర్యము

అప్పరాల ౨౩-౫-౫౧ ఫ.

సైగ్రామము వనపర్తిసంస్థానములో చేరినది-ఇచ్చటఆరుకామందికిమాకండి మహమ్మదీయబాలుసౌకర్యమై ఒకపాఠశాలకలదు- కాని హిందూబాలురకు శ్రీహరిదాసులవారుఖాన్గిబడినొకదానిని పెట్టినారు.దానిలో తెలుగుచదివించనమేకాక వ్యవహారికలెక్కలుకూడ నేర్పుచున్నారు-బీదప్రజలకు నెలకునెలకుచ్చి చదువుకొనుటకిక్కట్లకగుచున్నారు కావున దయామయులగుసంస్థానాధీశులవారు ఈ సామాన్యప్రజల ఆసౌకర్యమునుగమనించి తెలుగుచెప్పించుప్రయత్నముచేసి వ్యవసాయము ఒకతెలుగుపాఠశాల ఏర్పాటుచేసిన మంచిది.

ఆర్యసమాజ స...

తీర్మానములు

(స్వ-వి)మహబూబునగరం

నిన్న సాయంత్రము ౫౦-౫౦కు ఆర్యసమాజ మందిరములో సత్సంగము సలుపబడెను, హవనము సంధ్యావందనముపైన ప్రార్థన సలుపబడెను.వేదిలో కలవురు సొల్గొనిరి-

ఆర్యసమాజమంత్రిగారు నాగరకర్నూలులో శ్రీసాంబమూర్తి ఆర్యప్రచారకుని దుండగులు అన్యాయముగాకత్తితో కొట్టినవిషయమును వివరించిరి-సమావేశ సభ్యులందరుకూడ ఈక్రింది తీర్మానములను ఆమోదించిరి-

౧-శ్రీసాంబమూర్తి సిద్ధాంతరత్న గారినిమతియు నాగర్ కర్నూల్ ఆర్యప్రధాని బాలస్వామి గారిని నాగరకర్నూలు అరబ్బుడు దగీంద్రుడు అన్యాయముగా కత్తితోపొడిచినందులకై వారు సహనముతోఓర్చిన తాగమనుగుతీంచి సమాజ మువిక్కడండి తత్సాకవాచువిచారమునుతెలిపియుమ్మచు వారిశారీరకబాధనుతొలగించి ఈశ్వరుడు తొందరగా ఆరోగ్యవంతులగావింపఈసభవారు ప్రార్థించుచున్నారు.

౨-పశుకృత్యమొనర్చిన ఆఅరబ్బుదుండగాంద్రను నిష్పక్షపాతముగాప్రభుత్వమువారు విచారణసలిపి తగినశిక్షనొసంగగలరని ఈసమాజము వారుకోరుచున్నారు-

౩-ఆర్యప్రతినిధిసభవారు పైవిషయమున శ్రద్ధవహించి తగుచర్య గైకొనవలయునని ఈసమాజమువారుకోరుచున్నారు-

౪-ఈజిల్లాలో స్థాపనచేయబడిన ప్రతిసమాజముదిక్కునుండి శ్రీపండితులవారిపై ముందగించు సలిపిన అత్యాచారమునువిరసించుచు ప్రభుత్వమువారిని ప్రతినిధిసభవారనితగుచర్యగైకొనుటకై తీర్మానములుసలుపకోరుచున్నారు-

---

ఖాదీ ప్రచార సంఘము

ఏప్రిలునెల నివేదిక

ఈనెలలో చేయబడిన ముఖ్యకార్యము ఖాదీయువారము రుప్రుటయు ఖాదీభండువసూలుచేయుటయునైయున్నది- ఖాదీయువారము ౬మండిం౧౩ ఏప్రిలువరకు జరుపబడినది-మూడుకేర్వేరుస్థలములందు బహిరంగసభలు సమావేశపరుపబడినవి-వీనివివరములుయింతకుముందే పత్రికలలో తెలుపబడినవి-ఈవారములోచేయబడిన కొత్తపని ఖాదీఫండువసూలుచేయుట- ౩౦ఏప్రిలువరకు రు౨౨౯౧ వసూలైనవి-ఈవారములోయింకను విరాళములు రానున్నవి- ఈవిధముగా మొత్తము రు౫౦౦౦లు రాగలవు-

ఏప్రిలునెలలో తుదివారమున శ్రీద్వారకానాథలేలేగారు (మహారాష్ట్ర చరఖాసంఘముయొక్క సహాయకార్యదర్శి)ఈరాజ్యములో పర్యటనసల్పిరి- వారు కొట్టుపల్లి నాందేడు లాతూరు అపురంగాబాదు అనుస్థలములుచూచిరి-మాసంఘపుకార్యదర్శి శ్రీరామకృష్ణధూతు గారు పర్యటనమున వారితోకూడనుండిరి. సంఘాధ్యక్షులగు శ్రీరామచంద్రరావు వందేమాతరంగారు మరియు వారితోకూడ కొట్టుపల్లిదరసివచ్చిరి సంఘముయొక్క రాబోవు స్థాయీసంఘసభ కొట్టుపల్లిలోజరుపుటకు నిశ్చయించబడినది-దీనిఅధికార్యకర్తలందరు అప్పుడుజరుగుచున్నపనిని స్వయముగాచూచి తెలుసుకొనగలరు-

ఈనెలలో ఖాదీ క్రయము సంతృప్తికరముగా జరిగినది-దానివిలువ రు౯౦౦౦లు భాండారములో సరకుతక్కువగా నుండనిరో దీని ఇంకను ఎక్కువగా విక్రయమైయుండును-ఒక హైదరాబాదు భాండారములోనే రు౫౦౦౦లు విక్రయమైనది-సరకులు తెప్పించుటలోగల కష్టము హెచ్చుచున్నది ఈకాలములో ఖాదీ పరిశ్రమకుగల ప్రాముఖ్యతను దృష్టియందుంచి సరకు తెప్పించుటలో ఎక్కువసౌకర్యములు కలిగించవలయునని ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నాము-

కొట్టుపల్లిలోపనిచేయుచున్న నూలు ట్రైనింగు తరగతిలో మరియొక విద్యార్థి కొండూరునివాసి ప్రవేశించియున్నారు-గుల్బర్గా రాయచూరు బీదరు జిల్లాలనుండి ముగ్గురువిద్యార్థులకు ట్రైనింగు యిచ్చుటకు కర్ణాటక చరఖాసంఘమువారు ఒప్పుకొనినారు-ట్రైనింగుపొందగోరువారలు త్వరలోనే మాకు దరఖాస్తులు పంపుకోవలయును

రామకృష్ణధూత్,
కార్యదర్శి,
ఖాదీప్రచారసంఘము

బాలుని అపహరణ

(స్వ- వి.) మహబూబునగరం ౨౩-౫-౫౧

ఇక్కడకుసమీపవాలుగ్రామములోవాలుకిద ఒక బ్రాహ్మణవాడపెల్లి బాలునివారలో మండగేసు అపహరించి- కానిఇంతవరకు ఆపిల్లవానిజాడ తెలియలేదు ... పోయినవాడు కావవోదకలేదు ... బడినది.

రాజ్యాంగసంస్కరణాల తీర్మానముపై చర్చ

ధర్మవరం నవమాంధ్రమహాసభావిశేషములు

(ప్రత్యేక విలేఖకుడు)

౧౮-వతేదిని గురువారము సాయంత్రము ౫గంటలకు "ఆంధ్రనగరము" నందు ప్రత్యేకంగా నిర్మించబడిన పటీరమందు విషయనిర్ణయసభ ప్రథమసమావేశము జరిగెను. మొదలు శ్రీ రావి నారాయణరెడ్డి గారి అధ్యక్షతన స్థాయిసంఘ సమావేశము జరిగి [illegible]

[illegible]

(ఆంధ్ర)మునకు మార్గదర్శియైన సంస్థ యని తెలుపుచు తీవ్రముగ ఖండించి త్రోసివేయవలెనని కోరిరి. కొందరు క్రమేణుసభ్యులు ఆలోచించుకొనుటకు వ్యవధి కావలెనని కోరినందున చర్య ఆపబడి మరునాటికి వాయిదా వేయబడెను. [illegible]

[illegible]



హైద్రాబాదు బజారుధరలు

[illegible]

పల్లా ౧కి ౧౨౦ సేర్లతూకము ధరలన్నీ చాలీకే

బియ్యము	పల్లా ౧కి ధర
	రూ అ పై
[illegible]	[illegible]

గోధుమలు

[illegible]	[illegible]

గమనిక:– ధరలు [illegible]

నిజాంరాష్ట్రములో ఆహార పదార్థముల ఉత్పత్తిహెచ్చింపు

వ్యవసాయికులకు ప్రభుత్వమువారొసగు సౌకర్యాలు

[illegible]

ములు ఏర్పాటుచేయబడినవి.

ఔరంగాబాదు పర్భణీ బీదు ఆదిలాబాదు జిల్లాలలో ...

[illegible]

...ప్రకటనమూలముగా వ్యవసాయికులను కోరుచున్నారు.

విమానాల దాడుల ప్రతిఘటన ఏర్పాటులు

(Talking Points)

ఆర్-వి-ఫ్రీజర్ అనువారు వైమానికదళములో ఒకకమాండరువారు ఇపుడు బ్రిటిషువారి విమానములు జర్మనీపైకిని, జర్మనీఆక్రమించియున్న ప్రదేశాలపైకినిపోయి బాంబులను వేయుచుండుట వల్లనుదిశన జర్మనులకు గల్గుతున్నందికి పనిబెట్టి వారలనరష్యాతో యుద్ధమునకుపోకుండచేయుట కుఉపయోగపడుచున్న రెండవయుద్ధరంగమని ఒకవ్యాసములో వివరించినారు-

శత్రువిమానాలను రాత్రివేళలనుగుర్తుపట్టుటకును, అవిమానాలను నడిపించువారల కన్నులను మిరుమిట్లుగొల్పి అంధులనుగ చేయుటకును సర్చిలైట్లుఉపయోగింపబడుచుండును- ...

[illegible]

నెహ్రుగారు అమెరికాకు పోవుసూచన

పండితజవహర్లాలునెహ్రుగారు భారతదేశసమస్యలనుగురించి రూజ్వెల్టుగారితో చర్చించుటకై అమెరికాకుపోవలసినదని రూజ్వెల్టు గారినుండి వచ్చినఆహ్వానమును ...

[illegible]

ఒరిస్సాలో మంత్రివర్గానికి చిక్కు

[illegible]

పాకిస్థాన్ భావప్రేరకులెవరు?

(క్రొత్తఢిల్లీ మే-౨౫)

ముస్లిం-లీగుయొక్క వారపత్రికయగు "డాన్" ఆనుదానిలో ప్రొఫెసర్ అబ్దుల్ సత్తార్ ఖైరీ డాక్టర్ అబ్దుల్ జబ్బారుఖైరీ-అనువారలిరువురును ...

[illegible]

గోధుమలధరలుహెచ్చుట ఇండియాప్రభుత్వచర్య

[illegible]

...అజ్ఞను మే-౨౫ తేదిన చేసినారు. ఈఅజ్ఞ ఎక్కువ అవసరమునుబో ఇతరధాన్యములకుకూడ చేయుదురట-గోధుమలధర అనుకూలస్థితికివచ్చిన తర్వాత గోధుమలవిషయములో అజ్ఞతొలగించు విషయమాలోచించగలరట-

హుర్రుల వేట

కరాచినుంచి మే-౨౯ తేదిన వెలువడిన ఒక వార్తవల్ల యీక్రిందివిషయములు తెలియుచున్నవి

హురులాద్రివారి దుండగములనణచుటకై కొంతమిలిటరీపటాలము మీర్ పూర్-ఖాస్ నగరములమధ్యతిరుగుచుండగా పైకెగబారుకొండ. ...

...

మే-౨౭తేదిన (సింధు) హైదరాబాదుజిల్లాలోని హైదరాబాదుగ్రామములో కొందరుహుర్రులు చొరబడిరట-ఈవార్త తెలియగనే పోలీసులును మిలిటరీసైనికులునుపోయి వారినిముట్టడించిరట-...

...యున్నట్లును తెలియుచున్నది-

చందాదారులకు మనవి

[illegible]

మేనేజరు, గోలకొండపత్రిక

పాకిస్థాన్ సమస్య

గాంధిమహాత్మునికి రాజగోపాలాచారితోగల అభిప్రాయభేదము

బొంబాయిలో పత్రికల ప్రతినిధులతో మాట్లాడుచుండినప్పుడు ముసల్మానులకువారు కోరు నట్లు దొరకకుండ ఇంకా విషయమునందు ఆక్షేపణలు పోరాడుటకిష్ట పడుచున్నట్లున్నతప్పు మరియొకవిరోధం గాజాలదని పలుమారులు చెప్పుచుండినమాటనే చెప్పియుంటిరి. మరియు శ్రీ రాజగోపాలాచారిగారికైనకేమి భేదమేమి? అను ప్రశ్నకు హరిజన్ పత్రికలో గాంధిమహాత్ముడిట్లు సమాధానమిచ్చినాడు–

వారునామాటను తమమాటకు ప్రమాణముగ చెప్పుకొనినను మీరుకున్నమనకును నున్నభేదమేమి... [illegible]

[illegible]

హరిజన సేవాసక్తి వ్యాప్తి

[illegible]

తోళ్లవృత్తిగల కురువల కులబహిష్కారము.

వృత్తిభేదమువలన జాతిబహిష్కారము న్యాయ్యమా?

(శరభారాజ్ కురు అనువారు ఈక్రిందివిషయముగల వ్యాసమును మాకుపంపినారు)

"కొన్నిజాతులవారలు తమజాతియొక్క అభివృద్ధికై ప్రోత్సహించుటకు మాయగ జాతివారలనునిరుత్సాహులనుగజేసి ... చున్నారు- పొట్టకూటికైభిన్నవృత్తుల నవలంబించువారినిబహిష్కరించుచున్నారు- ఇట్టివారిలో కురువ జాతివారొకరు, వీరుతమలోనుండి కొందరనుబహిష్కరించినారు. బహిష్కృతులకుకు తోళ్ళవ్యాపారమును సాగించుటయే యీ బహిష్కారమునకు కారణమని బహిష్కర్తలను చున్నారు- ఇట్లెభాగముబహిష్కరింపబడి నూరునూరుసంవత్సరములు కావచ్చినది

తోళ్ళవ్యాపారము నిషిద్ధమనియేశాసనముంకైనగలదా? ఏశాస్త్రములోనయినను న్నదా? లేదు. "ఏవృత్తియయినను మానవుడవలంబింపవచ్చునని" శాస్త్రములుచెప్పుచుండగ ఈబహిష్కారమెక్కడినుండివచ్చెను? ఈబహిష్కారశాస్త్రముకేవలము కల్పితము- ... [illegible]

[illegible]

ఆన్యాయముగా బహిష్కరింపబడిన యీజాతివారలను ... [illegible]

ఆహారపదార్థాల అధికోత్పత్తి

యుద్ధానంతరము పంటలకు అమ్మకము తగ్గునసేభయములేదు

ఇప్పుడు ఆహారపదార్థములను ఎక్కువగా పండించుచు పోయినచో ఉన్నటులుండి యీయుద్ధమంతమైనచో ఆయెక్కువ పంట యంతయు విక్రయముకాక ధరలువిపరీతముగ తగ్గిపోవునని యీ భయము రైతులకు అట్టిభయము అవసరములేదని ఇండియా ప్రభుత్వమువారొక ప్రకటనచేసినారు- ఆప్రకటనలో ఈక్రిందివిషయములున్నవి

ఈయుద్ధము ఆవిధముగా అంతతొందరలో ముగిసేటట్లులేదు- ఒకవేళముగిసినను యుద్ధమువల్లతబ్బిబ్బులుచెందియున్న దేశాలవారలకందరికిని ఆహారపదార్థములు అవసరముకావా! మరియు భారతదేశములోకూడ జనసంఖ్యానాలా హెచ్చుగానున్నది. ఇంకను హెచ్చుచున్నది- కావున ఆహారపదార్థములు ఎక్కువఅవసరము.

... యుద్ధంముగ్గిపోయిన ... [illegible]

[illegible]

(శరభారాజ్ కురు అని కలదు.)

Regd No. M. 3813

విడిపత్రిక అణా 1

మాగ్రంథాలు తెప్పించుకొనుడు
ధరలు తగ్గింపబడినవి
ఉచ్ఛల నాటకం ... అణాలు
గజేంద్రోపాఖ్యానం ...
గో. కవులసంచిక గరూపాయి
నిజాంరాష్ట్రపరిపాలనం ...
ఇంకా ఉన్నవి. వివరాలకు
గోలకొండపత్రికకు వ్రాయండి.

గోలకొండపత్రిక

హిందువుల వంశగౌరవ... గ్రంథము ప్రతి విద్యావంతుడు ను చదువవలెను. అందులపూర్వ ... విజ్ఞానప్రది... కలదు.
పుటలు 300 పైగా పటాలు
వెల రూ॥ మాత్రమే.
గోలకొండ పత్రికాలయం

102465

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ ... ౧౫౬౮ చిత్రభాను అధిక జ్యేష్ఠ బ॥ ౬ (30 వ ౧౯౪౨) గురువారము ● సంచిక ౯

చేకియాంగు ప్రధానగరమునుండి చైనాసేనల నిష్క్రమణము

జపానీయులు తుదకు విషవాయువుల బాంబులువేయుట

ఖార్కోవురంగంలో జర్మనుల వేగము తగ్గుట

ఈ జూను 4,3,2 తేదీలలో వివిధకేంద్రములనుండి పంపబడినట్టి యుద్ధవార్తలు ఈ క్రింద వివరింపబడుచున్నవి-

బర్మా

ఇప్పటికి బర్మాలో పోరాడిన బ్రిటిషు సేనలను చైనాసేనలను నాటివాటిని నడిపించిన జనరల్ అలెగ్జాండర్, జనరల్ స్టిల్‌వెల్ గారలతో టి ఇండియాకు చేరుకొనుటతో బర్మాయుద్ధము ప్రస్తుతమునకు ముగిసినట్లెంచవచ్చును. ఇప్పుడు నే నాధిపతులు బర్మాలో విజయము సిద్ధించనందుకు కారణములను పరిశీలించుచు ముందు జరుపవలసిన చర్యలలో అట్టిలోపములు తిరిగి ఏర్పడకుండు నట్లు సవరించుకొనుటకు ఉపాయములు ఆలోచించుచున్నారు. అట్టి కారణములను మూడింటిని జనరల్ అలెగ్జాండర్ గారు మే 31 తేదిన పత్రికలవిలేఖకులతో క్రొత్తఢిల్లీలో సంభాషించినప్పుడు తెలిపిరి- బర్మాలో బ్రిటిషువారు ఉపయోగించినమార్గములు యంత్రదళములు బర్మాలో వాడుటకు తగినవి కావయుండును- జపానువారలుపయోగించినయంత్రదళములు బర్మాదేశములో యుద్ధమునకు అనుకూలముగ నుండినవి- పెద్దయంత్రదళములుమంచివికాని అవి పెద్దఇరుకుబాటలందు ఉపయోగించుటకు అనుకూలములు- జపానువారియంత్రదళములు చిన్నగనుండెను- జనరల్ అలెగ్జాండరుగారు బర్మాలో తమసేనలకు ఎద్దులబండ్లనుపయోగించుటకు ప్రయత్నించెను-కాని జపానువారితో సమానంగా తిరుగు ... నడిపించుకొనజాలక పోయెను- బ్రిటిషువారు బర్మాలో పెద్దటాంకులుండెను- ఇవి యీబర్మాదంటివాటనడిపించుటకుపనికి వచ్చినవి కావట- అవిమధ్యప్రాచ్యమువంటిప్రదేశములలో ఉపయోగపడదగినవట- అలెగ్జాండరుగారి సేన భారతదేశానికి తిరిగివచ్చునప్పుడు ఆ బరువుటాంకులను ఎత్తుకొనిరాలేక వదలిపెట్టవచ్చినవట కాని అవి నిరుపయోగమైనందుకు మనకిరావని అలెగ్జాండరు గారు పత్రికావిలేఖకులతో చెప్పిరి-

బర్మాలో విజయము సిద్ధించకపోవుటకు ఇంకొక కారణము అక్కడి బ్రిటిషు సేనలకు భారతదేశమునుండి సహాయసామగ్రులు తగినంతగా చేరుచుండుటకో అట్లు వేయ ప్రారంభించిన పెద్ద రహదారి ఆ సేనలు తిరిగి భారతదేశానికి బయలుదేరవలసివచ్చువరకునూ పూర్తికాలేదట- ఈలోగా జపాను సేనల ముట్టడిలో పడకుండుటకై బ్రిటిషు సేనలు బర్మాను వదలిపెట్టక తప్పినదికాదు-

అలెగ్జాండరు గారు చెప్పిన ...ము బర్మా ప్రజలలో నూటికి ౧౦ మంది బ్రిటిషుపక్షాభిమానులు, మరి౧౦మంది జపానుపక్షాభిమానులు, తక్కినవారందరును యుద్ధముతో లేవదేవీలు లేనట్లుండిరి- బ్రిటిషుపక్షాభిమానులు అందరును ఒక్కచోటనుండక అక్కడ ఒకరు ఇక్కడ ఒకరు ఉంటున్నారు-

పరియొకజపానువారలు బర్మాయొక్క అనేకప్రదేశము లను తీసికొనిరి- చుండ సుష్టుపట్టు పీటలేకపోయెను ఒకానొకసేనలను బర్మాయుమిత్రులతోకలుండి రాత్రివేళ మార్గములు చూపుచుండిరట- అట్టిమిత్రులను బ్రిటిషువారుకూడ సంపాదించుకొనలేకపోయినారాయని ఒకపత్రికావిలేఖకుడడుగగా అపని రాబోవుకాలములో చేయదగినపనియనియు ఇంతవరకు ... కాని చేయుటవల్ల సాధ్యముకాకుండ జాలదనియు అలెగ్జాండరు గారు చెప్పిరి

ఇప్పుడు మాకు ఎటువంటి సమరుదాడికి ఆతురతపడుచున్నామనుచు అలెగ్జాండరుగారు "బ్రిటిషుసామ్రాజ్యములో ప్రతిభాగమును తిరిగిరాబట్టుకొనగలము" అనిరి.

బర్మాలో ఉత్తరభాగమున పోరాడువారిపై చైనాయున్న మాండలేస్థానాలపై బ్రిటిషువిమానాలును, అమెరికావారి విమానాలును ప్రతిరోజును బాంబులను వేయుచున్నవి.

చైనా

చైనాలో బర్మా సరిహద్దునందుండు యూనాను రాష్ట్రమునందు జపానీయులచే ఆక్రాంతము లైన లంగ్లింగు పట్టణములపై చైనీయ సేనలు విడువకుండ దెబ్బలను తీయుచున్నవి- మే 31వ తేదిన జపానీయులు లుంగ్లింగు నుండి ఉత్తరముఖముగా పోవుచుండగా చైనీయులు వారిని నిరోధించి ధ్వంసము చేసిరి- చైనీయవిమానములు ఈ పట్టణముపైనను తెంగ్‌చుంగు పరిసర జపానీయాక్రాంతపట్టణముపైనను బాంబులను వేసినవి-

చేకియాంగు రాష్ట్రములో ప్రధానగరమగు కిన్హ్వాను పట్టుకొనుటకై జపానీయులు చేయుచున్న పోరాటములో వారలు మే 28 తేదీమధ్యాహ్నము లన్హ్వాను ... మధ్యాహ్నము లాంచిని ప్రవేశించిరి- కిన్హ్వానగరమును జపానీయులు ధ్వంసము చేసినారట- చైనీయసేనలు అక్కడినుండి లేచిపోయినవి

ఈ చేకియాంగులో తమచర్యలకు బలముగా నుండుటకై జపానీయులు దానికానుకొనియుండు కియాంగ్సీ రాష్ట్రమందు నాంచాంగు ప్రాంతములో ఫూనిడితో ... చైనీయసేనలపై పోయి యుద్ధము చేయుచున్నారు

చైనా ప్రధానగరము చుంగుకింగుకు ౨౬౦ మైళ్ళ మధ్య యాంగ్సీనదిగట్టునందు ఇచాంగు రేవునొద్ద చైనీయులు పోట్లు వేయుచు అనదియొక్క తూర్పు పడమటి గట్టులందు ముఖ్యమైన స్థానాలను పట్టుకొనినారు- యూనాన్ పరిసరముండు తీనిసూయా రాష్ట్రములో చైనీయులు జపానీయులపై దెబ్బలను వేయుటకు ప్రారంభించినారు-

షాంఘాయిలో జపానుకు ద్రోహము

జపానువారాక్రమించియున్న షాంఘాయిలో జపానుకు ద్రోహులైన చైనీయులున్నారు- వారలు రైఫిల్సు మున్నగువాటితో జపానీయులను బెదరగొట్టు ఉద్దేశ్యముతో అల్లరులు చేయుచున్నారు అట్టిచైనీయులను కొందరిని జపానీయ పోలీసు వారు అరెస్టు చేసిరని మే 31వ తేదినాటి 'జర్మన్ న్యూస్ ఏజన్సీ' వార్త

ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియా ప్రాంతమందు న్యూగినీలోని లే, సాలమోవా స్థానములను, న్యూబ్రిటనులోని రాబౌలును, తైమూరులోని డిలి మొదలగు స్థానములపై ఆస్ట్రేలియావారివిమానములును అమెరికావారివిమానములును మే 31, 30వ తేదీలలో బాంబులను వేసి జపానువారికి నష్టమును కలిగించినవి జపానీయవిమానములు పోర్టుమోర్స్బీమీద దాడులను జేసినవి.

కారిబీయా సముద్రములో అమెరికావారి వాణిజ్యనౌకయొకటి శత్రువుచే ముంచివేయబడినది- ఇప్పుడు అమెరికాలో ఇంకా ఎక్కువగా నౌకలను నిర్మించవలెనని సమస్యతీరిపోయినదట- నిర్మించిననౌకలను సురక్షితముగను, ఎక్కువప్రయోజనకారముగను నడపవలసినట్లు ఉపయోగించుటనుప్రధానమైనదట-

పసిఫిక్ చార్టర్ కోరిక

ఇప్పుడు ఆసియాఖండములోనివారలు పాశ్చాత్యదేశాలవారికి ఎదురుతిరుగుట ఎక్కువగుచున్నదనియు ఆసియాప్రజలకు సహాయము లేకుండ పసిఫిక్ ప్రాంతమున యుద్ధమును జయించజాలమని యునైటెడ్‌స్టేట్సు (అమెరికా)లోని అనేక పత్రికలలో ఘోషలు పెట్టబడుచున్నవి- ఆఘోషలను కొందరు రేడియో వ్యాఖ్యాతలు బలపరచుచున్నారు- ఈ ఆసియాఖండవాసుల సహకారమును రాబట్టుకొనుటకై అట్లాంటిక్ చార్టరువలెనే పసిఫిక్ చార్టరు నొకదానిని అమెరికావారును వారిమిత్రమండలియుకలిసి అంగీకరించుటయుక్తమని ఆ పత్రికలు సూచనలు జేయుచున్నవి- ప్రాగ్దేశములలో సామ్రాజ్యములను స్థాపించుకొనువిధానము మానివేయవలెననియు, అన్యరాజ్యాలలో ప్రత్యేకములైన హక్కులను కోరరాదనియు, పాశ్చాత్యదేశము లు ప్రాగ్దేశములయందు ఉపయుక్తమగు స్థానము నుపొందవలెనని పుర్వోక్తయుద్ధము చేయుచున్నవారు అనుమానము నిరాధారమనియు అమెరికా మిత్రమండలివారలందరును కలిసి ప్రకటించవలెనని ఆ పత్రికలు నూచించినవి-

యుద్ధానంతరము ప్రపంచమందు ఏదేశములో గాని ఎవరు గాని దారిద్య్రబాధను అనుభవించకుండునట్లు ఏర్పాటు చేయుట ముఖ్యమైనపనిలో అమెరికా ప్రభుత్వము వారు "సంయుక్త జాతిమండలి" యనుదానిలో చేరిన అన్నిదేశముల ప్రభుత్వముల సహకారము పొందుటకై అప్పుడే చర్యలను సైకొనివారని అమెరికా ... గారు మే 30వ తేదిన వాషింగ్టను నగరములో ఉపన్యసించుచు చెప్పిరి-

రష్యా

రష్యాలో ఖార్కోవురంగంలో మూడురష్యను సేనలు తమ ముట్టడిలో చిక్కినవని జర్మను ప్రకటనను రష్యనులు అసత్యమని ఖండించుటయేగాక తామే జర్మను సేనలను ముట్టడిలో చిక్కించుకొని రష్యాను ... దాడులకు తీసుకుండ చేసినామని ప్రకటించినారు- ఇప్పుడు జర్మను సేనల ఎదురుదాడి వేగము తగ్గినదట- రష్యను సేనలు ఈరంగములో ఒక పట్టణము నగిము భాగమును ప్రవేశించినవట. ఇజ్యుం-బార్వెంకోవో రంగములో ఒకచోట జర్మను సేనలు వెనుకకు తరుమగొట్టబడినవి-

లిబియా

ఇక్కడి జర్మను సేనలు రెండుశాఖలుగా బయలుదేరి బీర్ హాకీమును తూర్పువైపుగా సడచపోయినవి. వాటిలో ఒకటి ఎల్ ఆడెం ... చేరబోయెను కాని చేరలేకపోయెను- ఎల్ దుడా సిదీరిజె ... బ్రిటిషు సేనలు వాటిని వెనుకకు తరిమివేసినవి- ఇప్పుడు త్రిగ్ కాప్జో నైట్సుబ్రిడ్జి అను చోటికి మధ్యపోరాటము జరుగుచున్నది- నైట్సుబ్రిడ్జి అనునది టోబ్రూకు ౧౦ మైళ్ళ దక్షిణములో నుండు ఎల్ ఆడెంకు ౧౦ మైళ్ళ పశ్చిమముగా నున్నది- బ్రిటిషువారి సేనలు నైట్సుబ్రిడ్జి సమీపములోను, అక్రోమా ప్రదేశమునను జర్మను సేనలపై ఎదురుదాడులను చేసినవి- మాచి- గజాలా లైను లోనుండే బ్రిటిషు సేనల వెనుకకుపోయిన జర్మను టాంకుదళములు నైట్సుబ్రిడ్జికి దక్షిణముగ కొంతభాగము వెనుకకుపోయెను.

ఎల్ ఆడెం దక్షిణమునుండి త్రోవచేసికొనివచ్చిన శత్రుసేనలను బ్రిటిషుసేనలు తరిమివేసినవి ఎక్కువ నష్టములతోను, యుద్ధసామగ్రి ... బ్రిటిషు ... అయినజర్మను సేనలు తమప్రధానసేనతో కలిసికొనినవి-

ఆఫ్రికాలోను యూరోపులోను జర్మను ప్రదేశాలలో సైనికప్రాముఖ్యముగల స్థానాలపై బ్రిటిషువిమానాలు ప్రతిరోజును బాంబులను వేయుచు నష్టమును కలిగించుచున్నవి- జర్మనువిమానములుకూడ మాల్టాపైనను బ్రిటను పైనను బాంబులను వేయుచున్నవి-

ఈవిధముగా దాడులను చేసిన బ్రిటిషువిమానాలలో కొన్ని వారెండుసమీపముగ సముద్రంలో కొన్ని శత్రునౌకలపై బాంబులను వేయగా నాలుగుమునిగిపోయినవి

నౌకావిఘాతాలు

ఒక బ్రిటిషువాణిజ్యనౌక అట్లాంటికు సముద్రములో ముంచివేయబడినట్లు తెలిసినది- జర్మను పక్షమువారి జలాంతర్గామినౌక యొకటి మెక్సికో ప్రాంతములో బ్రిటిషువారివిమానాలనుండి వేసిన బాంబులచే ముంచివేయబడినది-

ఉండుటకు చోటు కావలెనని స్పెయినుకోరిక

స్పెయిను ప్రధానగరమగు మాడ్రిడులో జనరల్ ఫ్రాంకోగారు మే 30వ తేది ... స్పెయిను సైన్యము అమెరికా ప్రజాస్వామ్యము స్పెయినుదేశము అఖండముగనుండునట్లు కాపాడుట, స్పెయినుప్రజలకు ఉండుటకు చోటును సంపాదించుట- ఈమూడువిధానములను అమలుపరచుటకు యత్నించవలెను.

ప్రకీర్ణకములు

ఇటలీలో ఫాసిస్టు పార్టీలోను, ప్రాంతీయ ప్రభుత్వోద్యోగులలోను ఆకస్మికమార్పులు జరుగుచున్నవి-

యుగోస్లావియాలో ఇటలీ వారికి లభించిన భాగములో, ... ఇటలీయ సైనికులపై గెరిల్లాలు దాడిచేసి ... అనేకులను చంపినారు

లిథువేనియాలో ఇద్దరు జర్మనులను చంపినందుకై ౪౦౦మంది జనులు జర్మనీయాధికారులచే తుపాకులతో కాల్చివేయబడినారు

ఇంగ్లాండులోని గనులలో పనిచేయుచుండువారలు ఎక్కువ ... పనిచేయుటకు ... జర్మనులు ఆక్రమించిన ... జరుగుచున్నవి-

దక్షిణాఫ్రికాలో యుద్ధనిధికై ... ఒకనోట్ల పత్రము ... సాధించినది.

హిట్లరు జర్మను సేనలను ... కాల్చి ... అనేకులు ... కారులు కొరుచున్నారని మాస్కో రేడియోవార్త

ఈజిప్టు ప్రధానమంత్రి ముస్తఫా నహాస్ పాషా గారు రాజీనామా యిచ్చినారు, వారిస్థానములో కమాల్ సిద్దిక్ పాషా గారు నియుక్తులైనారు. ప్రధానమంత్రి నహాస్ పాషా గారు మంత్రివర్గమును సంస్కరించుచున్నారు-

ఫ్రాన్సులోని పారిస్ నగరములో యువకులు ... దరుచేరినది, ప్రభుత్వమందు ... జర్మను అధికారుల ... అల్లరులనుచేయుచున్నారు.

త్వరలో బ్రిటిషువిమానాలతోపాటు అమెరికా విమానాలుకూడ జర్మనీపై బాంబులను వేయవచ్చునని కొందరనుచున్నారు.

సం-పాదకుడు